తే : 15.02.2020

మదింపు : తెలుగు - 4

# ప్రగతి సాధన మదింపు పరీక్ష 2019-20

సమయం : 8.45 - 10.00

గరిష్ఠ మార్కులు : 25 మా

**1. రామాయణములోని ఒక కాండనుండి ఇచ్చిన కింది వాక్యాలను సంఘటనాక్రమంలో రాయండి. 4 మార్కులు**

అ) అగ్నిదేవుడు స్వయంగా సీతాదేవిని తీసుకువచ్చి ఆమె గొప్పదనాన్ని వెల్లడించాడు.

ఆ) శ్రీరాముడు యుద్ధనీతిని అనుసరించి సైన్యాన్ని వివిధ విభాగాలుగా విభజించాడు.

ఇ) సముద్రాన్ని దాటే ఉపాయమేమిటని సుగ్రీవుణ్ణి ప్రశ్నించాడు శ్రీరాముడు.

ఈ) శ్రీరాముడి ఆజ్ఞవెంటనే కార్యరూపం దాల్చింది.

**కింది అపరిచిత పద్యాలలో ఒకదానికి భావము రాయుము 4 మార్కులు**

2. కూరిమిగల దినములలో
నేరములెన్నడును గలుగనేరవు మఱియా
కూరిమి విరసంబైనను
నేరములే దోచుచుండు నిక్కము సుమతీ!

(లేదా)

వేరుపురుగు జేరి వృక్షంబు జెఱచును
చీడపురుగు జేరి చెట్టు జెఱచు
కుత్సితుండు జేరి గుణవంతు చెఱచురా!
విశ్వదాభిరామ వినురవేమ!

**క్రింది జాతీయాలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 3 × 2 =6**

3.'కుంభకర్ణనిద్ర' - ఈ జాతీయానికి గల అర్థాన్ని వివరించి సొంతవాక్యంలో ప్రయోగించండి.

4.'భయపడి పారిపోవుట' అనే అర్థంలో ఏ జాతీయాన్ని ఉపయోగిస్తామో తెలిపి,సొంతవాక్య ప్రయోగం చేయండి.

5.మా పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. ఈ వేడుకల్లో మా గ్రామవాసి,సమాజసేవాభిలాషి శ్రీరఘురామరాజుకు అగ్రతాంబూలం ఇచ్చారు- ఈ వాక్యాలలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో వాడుతారో రాయండి.

**క్రింది ప్రశ్నలలో ఒకదానికి రెండింటికి 8 లేదా 10 వాక్యాలలో జవాబు రాయండి 4 మార్కులు**

6.వాలి-సుగ్రీవుల నడుమ విరోధానికి గల కారణాలేవో రాయండి.

(లేదా) 'సేతువు నిర్మాణం' గురించి వివరించండి.

**క్రింది ప్రశ్నలలో ఒకదానికి సృజనాత్మకంగా జవాబివ్వండి 4 మార్కులు**

7. స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను ఖండిస్తూ కరపత్రం రూపొందించండి. (లేదా)

'కోపం మంచిది కాదు' అనే అంశం మీద ఇద్దరు మిత్రుల నడుమ జరిగిన సంభాషణను రాయండి

నాగేంద్ర - శ్రీరామ్ నేను నిన్న నీమీద అనవసరంగా కోపగించుకున్నానురా! ఏమీ అనుకోకు.

శ్రీరామ్ - నేను ఆ సంగతి ఎప్పుడో మరిచిపోయానురా !

(మిగతాది కొనసాగించండి)

**కింది వాటికి సూచించిన విధంగా సమాధానాలు రాయండి. 6 ×1/2 =3**

8. సత్సంగతికంటె లోకమందు మేలేదియు లేదు - ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి.

9.నేను రామాయణాన్ని సంపూర్ణంగా చదివాను - ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.

10.ఆ బొమ్మలలో కొన్ని తనచేత వేయబడ్డాయని రవి అన్నాడు- ఈ పరోక్ష వాక్యాన్ని ప్రత్యక్షవాక్యంగా మార్చి రాయండి.

11. కింది వానిలో వ్యతిరేకార్థకాన్ని గురించి రాయండి

అ) వస్తూ ఆ) చేసిన ఇ) వెళ్ళి ఈ) తినక

12. క్రింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.

అ) విని, చదివి - క్త్వార్థకాలు ఆ) వెళ్ళినా,వండినా - శత్రర్థకాలు ఇ) చూస్తూ,తింటూ - అప్యర్థకాలు

13. రవి పద్యాన్ని స్పష్టంగా చదవగలడు - ఈ సామర్థ్యార్థక వాక్యాన్ని విధ్యర్థక వాక్యంగా మార్చి రాయండి.